**ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలల కార్యాలయమము**

**పాఠశాల కమీషనర్ కార్యాలయము ఆవరణ,**

**ఇబ్రహీంపట్నం,ఆంజనేయ టవర్స్, బ్లాక్-బి,మొదటి అంతస్తు,**

**విజయవాడ,అమరావతి,ఆంధ్రప్రదేశ్.**

I ఆదర్శ పాఠశాలలు (మోడల్ స్కూల్స్) విద్యాపరముగా వెనకబడిన మండలములలో 2013 – 14 విద్యా సంవత్సరము నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ప్రారంభించబడినవి. ఈ పాఠశాలలు చక్కని భవనములు మరియు మౌళిక సదుపాయములు కలిగి ఉన్నవి. 6 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుటకు అవకాశము కలిగి ఉన్న పాఠశాలలు ఇవి. ఈ ఆదర్శ పాఠశాలలో విద్యనభ్యసించుటకు ఎటువంటి ఫీజులు వసూలు చేయబడవు. నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులచే విద్యార్ధులకు ఉచిత విద్యను అందించుచున్నవి.

ఈ ఆదర్శ పాఠశాలలో బోధన ఇంగ్లీషు మాధ్యములలో బోధించబడును. ప్రధమ భాష తెలుగు మరియు ద్వితీయ భాష హిందీ. ప్రతి తరగతిలో 80 సీట్లు కలవు. 5 వ తరగతి వరకు తెలుగు మీడియంలో చదివిన విద్యార్ధులకు ఒక నెల బ్రిడ్జి కోర్సు నిర్వహించబడును. విద్యార్ధులు వారి నివాసము నుండి పాఠశాలలకు రావలయును.

ఈ పాఠశాలలలో చదువు విద్యార్ధులు మరియు విద్యార్థినులు ఇంటి నుండి పాఠశాలలకు మరియు తిరిగి వెళ్ళుటకు తల్లిదండ్రులే పిల్లల భాధ్యత వహించవలయును.

ఇటువంటి చక్కటి మౌళిక సదుపాయములు కలిగి, నాణ్యమైన విద్యను ఉచితముగా, ఇంగ్లీషు మాధ్యమములో అందించుచున్న ఆదర్శ పాఠశాలలలో “6 “ వ తరగతిలో ప్రవేశమునకై 2018 – 19 విద్యా సం ll నుండి ప్రవేశ పరీక్ష నిర్వహించుటకై ప్రభుత్వము వారు నిర్ణయించిరి.

II ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలలో 2018 – 19 విద్యా సం. “6 “ వ తరగతిలో ప్రవేశమునకై నిర్వహించబడు ప్రవేశ పరీక్ష వ్రాయుటకై తగు సమాచారము.

XXX

1. ఆంధ్రప్రదేశ్ లో విద్యాపరముగా వెనుకబడిన మండలములలో నెలకొల్పబడిన 164 ఆదర్శ పాఠశాలలలో “6“ వ తరగతిలో ప్రవేశమునకై నిర్వహించబడుచున్న ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

2. ప్రతి పాఠశాలలో “6 “ వ తరగతికి 80 సీట్లు కలవు. సీట్లు రిజర్వేషన్ రూల్సు ప్రకారము కేటాయించబడును.

3. ప్రవేశ పరీక్ష రాష్ట్ర వ్యాప్తముగా 08.04.2018 తేదీన ( ఆదివారము ) ఉదయం 9 – 00 గం. ల నుండి 11 – 00 గం. ల వరకు నిర్వహించబడును.

4. ఏ మండలములో ఆదర్శ పాఠశాలలు పనిచేయుచున్నవో ఆ పాఠశాల పరీక్షా కేంద్రముగా ప్రవేశ పరీక్ష నిర్వహించబడును.

5. ప్రవేశ పరీక్ష 5 వ తరగతి స్థాయిలో తెలుగు / ఇంగ్లీషు మాధ్యమాలలో నిర్వహించబడును.

6. ప్రశ్నాపత్రము Objective type లో ఉండును.

7. ప్రశ్నాపత్రములను 4 భాగములుగా విభజించబడమైనది.

1) తెలుగు ( 25 మార్కులు ) 2) గణితము ( 25 మార్కులు )

3) పరిసరాల విజ్ఞానము I, II, (25 మార్కులు )

4) ఇంగ్లీషు (25 మార్కులు ) మొత్తము : 100 మార్కులు.

8. పరీక్షా కాలపరిమితి: 2 గంటలు.

III. పవేశ పరీక్షకు అర్హతలు : -

వయస్సు : 1) OC / BC కులమునకు చెందిన విద్యార్ధి / విద్యార్థినులు 01–09 –2006 మరియు 31-08-2008 మధ్య జన్మించి ఉండవలెను. 10 నుండి 12 సం IIలు మించి వయస్సు ఉండరాదు.

2)SC / ST కులమునకు చెందిన విద్యార్ధి / విద్యార్థినులు 01–09–2004 మరియు 31-08-2008 మధ్య జన్మించి ఉండవలెను. 10 నుండి 14 సం IIలు మించి వయస్సు ఉండరాదు.

3) ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో నిరవధికంగా 2016 – 17 మరియు 2017–18 విద్యా సంవత్సరము చదివి ఉండవలెయును.

4) 2017 – 18 విద్యా సంవత్సరములో 5 వ తరగతి చదువుచూ పై తరగతి ప్రమోషన్ కు అర్హత కలిగి ఉండాలి.

IV. పరీక్ష రుసుము:

| | | |
|---|---|---|
| SC / ST విద్యార్థులకు | : | రూ. 50 / - |
| ఇతరులకు | : | రూ. 100 / - |

**ప్రతి పాఠశాలలో 6 వ తరగతి యందు 80 సీట్లు కలవు.**

**ఆదర్శ పాఠశాలలలో బోధనా మాధ్యమము ఇంగ్లీషు**

**V. దరఖాస్తు చేయు విధానము :**

అభ్యర్థి పై సూచించిన అర్హతలు పరిశీలించి తను అర్హుడనని సంతృప్తి చెందిన తదుపరి net banking / credit / debit కార్డ్ ఉపయోగించి గేట్వే ద్వారా ప్రాథమిక వివరములతో పరీక్ష రుసుము చెల్లించిన తరువాత వారికి అతనికి జనరల్ నెంబరు కేటాయించబడును.

జనరల్ నెంబరు పొందినంత మాత్రమున దరఖాస్తు చేసుకొన్నట్లు పరిగణించబడదు. అది కేవలము పరీక్ష రుసుము చెల్లించినట్లు తెలియజేయు నంబరు మాత్రమే.

జనరల్ నంబరు ఆధారముగా ఏదేని ఇంటర్ నెట్ లేదా AP Online / Mee Seva కేంద్రములలో www.cse.ap.gov.in / apms.ap.gov.in (Online లో) దరఖాస్తు చేసుకొనవలయును.

ఆన్ లైన్ లో దరఖాస్తు చేసిన పిదప దరఖాస్తు ప్రింట్ కాపీని ఏ ఆదర్శ పాఠశాలలో సీటును కోరుచున్నారో ఆ ఆదర్శ పాఠశాల ప్రధానాచార్యుల వారికి సమర్పించవలెను.

నమూనా దరఖాస్తు ఫారము మరియు రాష్ట్రములోని ఆదర్శ పాఠశాలల వివరములను (పాఠశాలల లిస్టు ) www.cse.ap.gov.in / apms.ap.gov.in వెబ్ సైట్ నందు చూడగలరు.

దరఖాస్తును ఇంటర్నెట్ ద్వారా నింపుటకు ముందు నమూనా దరఖాస్తును నింపుకొని ఒక పాస్పోర్టు సైజు ఫోటో (3.5cm X 4.5 cm) ను కూడా ఇంటర్నెట్ కేంద్రానికి తీసుకొని వెళ్ళాలి.

దరఖాస్తులు ఆన్ లైన్ లోనే పంపాలి. అలాకాక నేరుగా సంస్థకు కాని, ఆదర్శ పాఠశాలకు గాని పంపిన దరఖాస్తులు పరిశీలించబడవు. అట్టి అభ్యర్థులు పరీక్షకు అనుమతించబడరు.

## VI. హాల్ టికెట్లు:-

1) హాల్ టికెట్లు ప్రవేశ పరీక్ష నిర్వహించు తేదికి 5 రోజులు ముందుగా వారికి కేటాయించిన రిఫరెన్స్ నెంబర్ ద్వారా ఏదేని ఇంటర్నెట్ సెంటర్ ద్వారా పొందవచ్చును .
2) హాల్ టికెట్లు పోస్టు ద్వారా పంపబడవు.

## VII. ఎంపిక విదానము:-

1) ప్రవేశ పరీక్షలో పొందిన మార్కుల ఆధారముగా మరియు రిజర్వేషన్ రూల్స్ ప్రకారము విద్యార్థుల ఎంపిక జరుగును.
2) ప్రతి పాఠశాలలో 6 వ తరగతి లో గల 80 సీట్లు G.O.Ms.No.17 (S.E.Prog.I),, Dt.11.02.2013 ప్రకారము క్రింది తెలిపిన విధముగా సీట్లు కేటాయించబడును.

    1) OC - 50%
    2) SC - 15%
    3) ST - 6%
    4) BC - 29%
        a) BC A - 7%
        b) BC B - 10%
        c) BC C - 1%
        d) BC D - 7%

e) BC E - 4%

3) ప్రతి ఆదర్శ పాఠశాల ఒక యూనిట్ గా పరిగణించబడును.

4) ఏ ఇద్దరికైనా మెరిట్ మార్కులు సమానముగా వచ్చినప్పుడు తల్లి దండ్రుల ఆదాయము పరిగణలోనికి తీసుకోని తక్కువ ఆదాయము గల వారి పిల్లలకు ప్రాధాన్యతనిచ్చి ఎంపిక జరుగును.

5) ఆన్ లైన్ లో తప్పుడు సమాచారము ఇచ్చిన వారి ప్రవేశము ఎటువంటి ముందస్తు సమాచారము లేకుండా రద్దు చేయబడును.

6) కులము మరియు పుట్టిన తేదీ ధృవీకరణ పత్రములు అడ్మిషన్ సమయమున సంబంధిత ఆదర్శ పాఠశాల ప్రధానాచార్యుల వారికి తప్పక సమర్పించవలయును.

7) SC/ST విద్యార్థులు ప్రవేశ పరీక్షలో తప్పక 35 లేక అంతకు మించి మార్కులు పొందియుండవలెను.

8) OC/BC విద్యార్థులు ప్రవేశ పరీక్షలో తప్పక 50 లేక అంతకు మించి మార్కులు పొందియుండవలెను. మెరిట్ మరియు రిజర్వేషన్ రూల్స్ ప్రకారము సీట్లు కేటాయించబడును.

**దరఖాస్తు నింపుటలో విద్యార్థులకు ముఖ్య సూచనలు :-**

1) దరఖాస్తు ఆన్ లైన్ లో పంపుటకు ముందు నమూనా దరఖాస్తును నింపుకొనవలయును .
2) పాస్ పోర్టు సైజు ఫోటోను సిద్దముగా ఉంచుకోవాలి .
3) దరఖాస్తు నింపునప్పుడు అభ్యర్థి వివరములు అతి జాగ్రత్తగా నమోదు చేసుకోవాలి.
4) దరఖాస్తు నింపునపుడు జరుగు పొరపాట్లకు అభ్యర్థియే పూర్తి బాధ్యత వహించవలయును. తదుపరి ఏ విధమైన మార్పులు చేయబడవు.
5) ప్రవేశ పరీక్షకు హాజరైనంత మాత్రము ప్రవేశమునకు అర్హులు కారు.

K.సంధ్యారాణి, I.Po.S.
పాఠశాల విద్యా కమీషనరు మరియు
ఎక్స్ అఫిషియో పి.డి. ఆం.ప్ర. ఆదర్శ పాఠశాలలు,
ఇబ్రహీంపట్నం,అమరావతి.